TS 24 0026809

# నేటి ప్రభాతదర్శిని

మా వార్త రేపటి తెలుగుకు నిదర్శనం
ఎడిటర్ : కనుకుల అనంతరెడ్డి
జాతీయ తెలుగు దినపత్రిక
www.netiprabhatadarshini.in 94932 72754

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 88 మంగళవారం, ఏప్రిల్ 14, 2026 , పేజీలు - 4 వెల: 1/-




# మహిళా రిజర్వేషన్ల

## పేరుతో లోక్‌సభ సీట్లు పెంచాలని చూస్తున్నారు

**హైదరాబాద్ :** దేశం కొత్త చరిత్రను లిఖించడానికి అతి చేరువలో ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 21వ శతాబ్దంలో అతి కీలకమైన నిర్ణయాల్లో ఒకటిగా నిలిచే మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేసేందుకు భారత్ సిద్ధమవుతోందని చెప్పారు. దిల్లీలో నిర్వహించిన నారీ శక్తి వందన్ సమ్మేళన్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, ఈ నిర్ణయం పూర్తిగా మహిళల సాధికారతకు అంకితమైందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు.ప్రధాని మోదీకి సీఎం ట్వీట్రెండు వేర్వేరు అంశాలు : లోక్ సభ సీట్ల పెంపులో దక్షిణాధి రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, జనాభా ప్రాతిపదికన కాకుండా దేశ వృద్ధిలో ఆర్థిక తోడ్పాటు అందిస్తున్న అంశాల ఆధారంగా సీట్ల పెంపు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఈ మేరకు ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. ప్రస్తుతం కేంద్రం, మహిళా రిజర్వేషన్లతో పాటు సీట్ల పెంపు చేపడుతోందని, ఈ రెండు వేర్వేరు అంశాలని రేవంత్ రెడ్డి అన్నారు.భవిష్యత్తులో దేశాన్ని బలహీనం చేస్తుంది : మహిళా బిల్లుకు ప్రతి ఒక్కరూ మద్దతిస్తారని కానీ లోక్ సభ సీట్ల పెంపు విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయని రేవంత్ అన్నారు. అసెంబ్లీ సీట్లలో మహిళా రిజర్వేషన్లను వెంటనే అమలుపరిస్తే



దేశం మొత్తం ఆమోదిస్తుందని తెలిపారు. మహిళా రిజర్వేషన్లను అడ్డుపెట్టుకొని లోక్ సభ సీట్లను పెంపును జనాభా ప్రాతిపదికన చేపట్టాలని బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ విధానం భవిష్యత్తులో దేశాన్ని బలహీనం చేస్తుందని అన్నారు. జాతీయ ప్రయోజనాలే ఏ పార్టీకైనా ముఖ్యంగా ఉండాలని తెలిపారు.సీట్లు పెంచాలని బీజేపీ ప్రయత్నం చేస్తోంది : దేశాభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాలు ఎంతో తోడ్పాటునందిస్తున్నాయని, దాన్ని దృష్టిలో ఉంచుకొని ఆర్థిక వృద్ధి ఆధారంగా సీట్ల పెంపు ప్రక్రియ చేపట్టాలని ప్రధాని మోదీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. జనాభా ప్రాతిపదికన సీట్లు పెంచాలని బీజేపీ ప్రయత్నం చేస్తోందని, దీన్ని బలవంతంగా అందరిపై రుద్దకుండా ఆర్థిక వృద్ధి ఆధారంగా అనే అంశాన్ని అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి పరిశీలించాలని కోరారు.డీలిమిటేషన్‌పై రేవంత్ రెడ్డికి అవగాహన లేదు : డీలిమిటేషన్‌పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్‌పై రేవంత్ రెడ్డికి అవగాహన లేదని ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని, తాము దక్షిణాదిలోనే ఉన్నామని, అన్యాయం జరగనివ్వమని స్పష్టం చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారమే డీలిమిటేషన్ జరుగుతుందని పేర్కొన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియకు రెండు సంవత్సరాల సమయం పడుతుందని అన్నారు. డీలిమిటేషన్, మహిళల రిజర్వేషన్లను రాజకీయం చేయొద్దని కాంగ్రెస్‌ను కోరుతున్నానని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారాన్ని రేవంత్ రెడ్డికే వదిలేస్తున్నానని వెల్లడించారు.

### భారత్‌ను గ్లోబల్ మైనింగ్ లీడర్‌గా

# తీర్చిదిద్దడమే లక్ష్యం



హైదరాబాద్, ఏప్రిల్ 13: ప్రపంచవ్యాప్తంగా క్రిటికల్ మినరల్స్ ప్రాముఖ్యం పెరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం హెచ్ఐసీసీలో భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2వ విడత ఎక్స్‌ప్లోరేషన్ లైసెన్స్ వేలం, 7వ విడత క్రిటికల్ ఒ స్ట్రాటజిక్ మినరల్ బ్లాక్స్ వేలం కార్యక్రమానికి కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. జియో పాలిటిక్స్, క్లైమేట్ మార్పు, ఆర్థిక భద్రతలో ఈ మినరల్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. 2047 వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడంలో మినరల్స్ కీలకమని చెప్పుకొచ్చారు. మినరల్ రంగంలో ఆత్మనిర్భరత సాధించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు.ఇప్పటివరకు 46 బ్లాక్స్ వేలం విజయవంతంగా పూర్తి చేశామని కేంద్ర మంత్రి వెల్లడించారు. 7వ విడతలో 19 బ్లాక్స్‌ల వేలం ప్రారంభమైందన్నారు. మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ లైసెన్స్ మొదటి విడత ప్రారంభమైందని. త్వరలోనే 11 బ్లాక్స్‌లకు రెండో విడత లైసెన్స్ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణలో 2 వెనేడియం, టైటానియం బ్లాక్స్ సిద్ధం చేసినట్లు మంత్రి ప్రకటించారు. మైనింగ్ కార్యకలాపాలను వేగవంతం చేయడం కోసం చట్టాల్లో మార్పులు తీసుకొస్తున్నామని చెప్పారు. రాష్ట్రాలు స్వతంత్రంగా వేలం నిర్వహించే అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు.

## టెట్ నోటిఫికేషన్ విడుదల

Telangana State Teacher Eligibility Test
TG – TET

**హైదరాబాద్,** ఉపాధ్యాయ అర్హత పరీక్ష షెడ్యూల్ విడుదలైంది. ఏప్రిల్ 15వ తేదీ నుంచి ఏప్రిల్ 30వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది.టీజీ టెట్ పరీక్షల హాల్ టికెట్లను జూన్ మొదటి వారంలో హాల్ టికెట్లు విడుదల చేస్తారు. జూన్ 15వ తేదీ నుంచి జూన్ 30 వ తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ () విధానంలో నిర్వహించనున్నారు. ప్రతి రోజూ రెండు సెషన్లలో పరీక్షలు జరుగుతాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు.ఒక ఒక పేపర్‌కు రూ.750, రెండు పేపర్లకు రూ.1000 పరీక్షా ఫీజు స్వీకరించనున్నారు. ఎస్టీ, ఎస్సీ, దివ్యాంగులకు రాయితీ కల్పించనున్నారు. ఇక జూలైలో ఫలితాలను ప్రకటించే అవకాశం ఉంది.

# 21వ శతాబ్దం మహిళలదే

## కొత్త చరిత్రను లిఖించనున్నాం

**న్యూఢిల్లీ:** మహిళా రిజర్వేషన్ చట్టంతో (నారీ శక్తి వందన్ అధినియం) ముడిపడిన సవరణ బిల్లు పార్లమెంటు ప్రత్యేక సమావేశాల ముందుకు వస్తోందని, రిజర్వేషన్ బిల్లు మహిళలకు సమర్పిస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ (అన్నారు. 21వ శతాబ్దంలో అతి కీలకమైన నిర్ణయం తీసుకోబోతున్నామని, పార్లమెంటు కొత్త చరిత్రను లిఖించేందుకు చేరువలో ఉందని చెప్పారు. ఢిల్లీలో సోమవారంనాడు నిర్వహించిన 'నారీ శక్తి వందన్ సమ్మేళన్' కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు.పాలనలో మహిళల భాగస్వామ్యానికి పెద్దపీట వేయడం ద్వారా దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న నిరీక్షణకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలతో తెరపడనుందని మోదీ ప్రకటించారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం మహిళలకు అంకితమని అన్నారు. 21వ శతాబ్దం మహిళలదేనని, మహిళా రిజర్వేషన్ చట్టం అమలుతో చిరకాల స్వప్నాల సాకారంతో పాటు భవిష్యత్ సంకల్పాలు నెరవేరుతాయని అన్నారు. సామాజిక న్యాయం కేవలం పురుషుల వల్ల మాత్రమే కాదని, భారత ప్రజాస్వామ్యాన్ని మహిళలు మరింత బలోపేతం చేస్తారని



అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో లింగ సమానత్వం, సామాజిక న్యాయం సాకారమవుతుందని పేర్కొన్నారు.ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకూ మూడు రోజుల పాటు మహిళా రిజర్వేషన్ బిల్లుతో ముడిపడిన సవరణలపై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేకంగా సమావేశమవుతోంది. 20029 నుంచి లోక్‌సభ, శాసనసభ ఎన్నికలను కచ్చితంగా మహిళా రిజర్వేషన్లతో నిర్వహించుకుందామని ప్రధాని ఇప్పటికే పిలుపునిచ్చారు. ఇందుకోసం రాజకీయ పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి సవరణ బిల్లులను ఆమోదించాలని వివిధ పార్టీల లోక్‌సభ, రాజ్యసభాపక్ష నాయకులకు మోదీ లేఖ రాశారు. దేశ మహిళల అభ్యున్నతి కోసం ప్రత్యేక పార్లమెంటు సమావేశంలో ఎంపీలంతా ఏకమై మాట్లాడాలని, చరిత్రాత్మక మార్పునకు నాందీ పలకాలని ఆ లేఖలో కోరారు.

# కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు

## - 48 గంటల్లోకి ఆ పోస్టులు తొలగించాలని డిమాండ్

**హైదరాబాద్ :** అంగన్‌వాడీలకు మొబైల్ ఫోన్ల కొనుగోలుపై ఆరోపణలు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్?కు తెలంగాణ మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క లీగల్ నోటీసులు పంపారు. నిరాధార ఆరోపణలు చేస్తూ తన ప్రతిష్ఠకు భంగం వాటిల్లేలా బీఆర్ఎస సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని ఆమె నోటీసుల్లో పేర్కొన్నారు. అంగన్‌వాడీలకు మొబైల్ ఫోన్ల కొనుగోలు ప్రక్రియను తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ నిర్వహించిందని సీతక్కతెలిపారు.టెండర్ వాల్యుయేషన్ కమిటీ నిర్ణయాల ప్రకారం కాంట్రాక్ట్ ఇచ్చినట్లు ఆమె నోటీసుల్లో పేర్కొన్నారు. ఇందులో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. మొత్తం టెండర్ విలువ రూ.44 కోట్లు ఉంటే అందులో రూ.30 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తున్నారని.. తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధికారిక సోషల్ మీడియాలో దుష్ప్రచారానికి కేసీఆర్ బాధ్యత వహించాలని సీతక్క డిమాండ్ చేశారు. 48 గంటల్లో పోస్టులు తొలగించి కేసీఆర్ క్షమాపణ చెప్పాల్సిందేనని ఆమె పేర్కొన్నారు. లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటానని లీగల్ నోటీసులో సీతక్క వెల్లడించారు.అసలేంటీ వివాదం : చిన్నారులకు విద్యతో పాటు, పౌష్టికాహారాన్ని అందించే అంగన్‌వాడీ టీచర్లకు ప్రభుత్వం రూ.44 కోట్లు వెచ్చించి సెల్‌ఫోన్లను అందించింది. గర్భిణులు, బాలింతలకు, పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించటంలో అంగన్‌వాడీ కేంద్రాలు ముఖ్యపాత్ర పాత్ర పోషిస్తున్నాయి. పిల్లల హాజరు, పౌష్టికాహారం అందించే వివరాలను సెల్‌ఫోన్లలో టీచర్లు ఎంటర్ చేస్తున్నారు. పోషణ్, ఎన్ఎస్‌టీఎస్ అనే యాప్‌ల ద్వారా గర్భిణుల, బాలింతల ఫేస్ రికగ్నిషన్



కోసం ఫొటో తీయాల్సి ఉంటుంది. అదేవిధంగా యుక్త వయసు పిల్లలకు పోషకాలను అందించాలనే ఉద్దేశంతో పల్లీ పట్టి అందిస్తున్నారు. ఈ వివరాలను కూడా అంగన్‌వాడీ టీచర్లు యాప్‌లో ఎంటర్ చేయాల్సి ఉంటుంది.అంగన్‌వాడీ టీచర్లకు గతంలో సెల్‌ఫోన్లు అందించగా వాటికి 5జీ స్థాయి నెట్‌వర్క్ సామర్థ్యం లేదు. దీంతో సిగ్నల్ సరిగా ఉండని ప్రాంతాల్లో టీచర్లు వాటిని ఉపయోగించటంలో ఇబ్బం దులు ఎదురయ్యాయి. పోషణ్ యాప్‌ను వినియోగించటం సెల్‌ఫోన్లతో సాధ్యపడేది కాదు. భద్రాద్రి కొత్తగూడెం లాంటి జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాలు ఎక్కువగా ఉండటంతో సెల్‌ఫోన్లకు సిగ్నల్ సరిగా ఉండదు. ఆ ప్రాంతాల్లో సెల్‌ఫోన్లు పనిచేయక పోవటంతో టీచర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో అందించిన స్మార్ట్‌ఫోన్లకు అనేక సమస్యలు ఉత్పన్నం అవటంతో వినియోగించలేదు. ఈ సమస్య కారణంగా ప్రభుత్వం అధునాతన ఫీచర్లు ఉన్న నూతన సెల్‌ఫోన్లను అందించింది. అంగన్‌వాడీ టీచర్లకు నూతన సెల్‌ఫోన్లు అందించే ప్రక్రియ మొదలైంది. సెల్‌ఫోన్ల ద్వారానే అంగన్‌వాడీ టీచర్లు విధులు నిర్వహించాల్సి ఉండటంతో వాటి అవసరం ఎంతో ఉంది. అయితే సెల్?ఫోన్ల కొనుగోలు విషయంలో 30 కోట్ల అవినీతి జరిగిందని బీఆర్ఎస్ పార్టీ ఆరోపిస్తూ ప్రభుత్వంపై పలు విమర్శలు గుప్పించారు.

### సమ్మెపై ఆలోచించండి..

# తొందరపడొద్దు



**హైదరాబాద్, ఏప్రిల్ 13:** తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మెపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. రెండు అంశాలపై ప్రభుత్వం కమిటీ వేసిందని తెలిపారు. కమిటీ నుంచి పూర్తి వివరాలు వచ్చిన తర్వాత కార్మికులకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆర్టీసీ విలీనం, యూనియన్ అంశంపై కమిటీ వేసినట్లు తెలిపారు. మిగతా అంశాలు క్లియర్ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికులు ఆలోచించాలని.. తొందర పడవద్దని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.సమ్మెకు సిద్ధమవుతున్న ఆర్టీసీ కార్మికులు.. సాయంత్రం 4 గంటలకు లేబర్ కమిషనర్‌తో చర్చలు జరపాలని నిర్ణయించారు. లేబర్ కమిషనర్ కార్యాలయం వద్దకు భారీగా ఆర్టీసీ కార్మికులు చేరుకోవాలని జేఏసీ పిలుపునిచ్చింది. చర్చల అనంతరం సమ్మె తేదీ ప్రకటించే అవకాశం ఉంది . ప్రభుత్వం తమ డిమాండ్లపై స్పందించకపోతే ఈనెల 20 నుంచి సమ్మెకు వెళ్లాలని ఆర్టీసీ కార్మికులు యోచిస్తున్నట్లు సమాచారం. మార్చి 13న యాజమాన్యానికి ఆర్టీసీ జేఏసీ సమ్మె నోటీసు ఇచ్చిన విషయం తెలిసిందే.

### 50 శాతం సీట్ల పెంపుతో దక్షిణాదికి

# నష్టమేంటి



**హైదరాబాద్:** లోక్‌సభ సీట్లను రాష్ట్రాల వారీగా 50 శాతం పెంచితే దక్షిణాది రాష్ట్రాలకు నష్టమేమిటని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ప్రజల్లో లేనిపోని భయాలను సృష్టిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. ఈ అంశంపై నిజాలను చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రతి విషయాన్ని రాజకీయ కోణంలో చూడకూడదని, వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం అవసరమని అన్నారు. విభజన అనే అంశం కాంగ్రెస్ పార్టీ స్వభావంలోనే ఉందని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి మనుషులతో కాకుండా డబ్బుతోనే సంబంధాలు ఉంటాయని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి, మీరు కూడా మాజీ సీఎం కేసీఆర్ బాటలోనే నడుస్తున్నారా? అని ప్రశ్నించారు. కేసీఆర్, రేవంత్ మధ్య తేడా ఇప్పుడు ప్రజలకు స్పష్టంగా అర్థమైందని వ్యాఖ్యానించారు.

# రియల్ టైమ్ గవర్నెన్స్‌పై

# సీఎం చంద్రబాబు సమీక్ష




**అమరావతి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్ సమావేశం జరిగింది. వెలగపూడి సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో డేటా డ్రివెన్ డిసి షన్ మేకింగ్‌పై ఉన్నతస్థాయి చర్చ జరిగింది. పాలనలో డేటా వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం, రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థ పనితీరును సమీక్షించారు. ముఖ్య శాఖల కార్యదర్శులతో పాటు ఫైనాన్స్, ప్లానింగ్, వెల్ఫేర్ శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డేటా లేక్ నిర్మాణం, టెక్నాలజీ వినియోగం, డేటా అనలిటిక్స్ ద్వారా నిర్ణయాలు తీసుకునే విధానాలపై చర్చించారు. పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ఖా సంస్థల ప్రతినిధులతో పాటు డిజిటల్ కార్పొరేషన్, ట్రికోర్, వాసర్ ల్యాబ్స్ ప్రతినిధులు కూడా సమావేశంలో హాజరయ్యారు. అన్న క్యాంటీన్ ట్రస్ట్, గ్రామ-వార్డు సచివాలయాల అధికారులు కూడా పాల్గొన్నారు. డేటా అనలిటిక్స్ ఆధారంగా నిర్ణయాలు తీసుకునే దిశగా చర్యలు చేపట్టాలని సీఎం అధికారులకు సూచించారు. అలాగే సంబంధిత అన్ని శాఖలు పరస్పరం సమన్వయంతో పని చేయాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

మంగళవారం,
ఏప్రిల్ 14 2026
నేటి ప్రభాతదర్శిని



# ముఖ్యమంత్రి రేవంత్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం

**(నేటి ప్రభాత దర్శిని ) రాజన్న సిరిసిల్ల జిల్లా**



ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ షేక్ సబేరాతో కలిసి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య సోమవారం ప్రారంభోత్సవాలు చేశారు ఈ సందర్భంగా. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేరా బేగం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం లాగే నడుస్తుందన్నారు దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆనాడు గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఎ గ్రామానికి వెళ్లిన ఆ మహనీయురాలు పేరు లబ్ధిదారులు గుర్తుతెచ్చుకుంటున్నారని అన్నారు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చరిత్రలో ఇందిరమ్మ పేరు నిలిచే విధంగా ఇండ్లు కట్టించడం జరిగిందన్నారు మళ్లీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో మాత్రమే ఇందిరామరాజ్యం కనపడుతుందని అన్నారు గోగురి సుజాత లింగాల స్వాతి ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన అనంతరం సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి పంపిన నూతన వస్త్రాలను వారికి అందించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి వార్డు సభ్యులు అంబటి పద్మ షేక్ సమద్ దివ్యభారతి బాలు నాయకులు షేక్ గౌస్ దొమ్మాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల గణన పారదర్శకంగా నిర్వహించాలి

**జనగణన రాష్ట్ర సంచాలకులు భారతి హోళికేరి**



**(నేటి ప్రభాత దర్శిని )**
**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 13:**
జనగణన--2027లో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన (హౌస్ లిస్టింగ్) ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని



జనగణన రాష్ట్ర సంచాలకులు భారతి హోళికేరి సూచించారు. సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సెన్సస్ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇండ్ల గణన ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఇండ్ల జాబితా బ్లాకుల రూపకల్పనను ఖచ్చితంగా నిర్వహించాలని సూచించారు. అలాగే ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం చేసి, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టి, ప్రక్రియను సాఫీగా అమలు చేయాలని తెలిపారు. ఈ నెల 26 వ తేదీ నుంచి వచ్చే నెల మే 10వ తేదీ వరకు స్వీయ గణన () నిర్వహించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది జిల్లాలోని ప్రజాప్రతినిధులు స్వీయ గణన చేసుకునేలా చూడాలని పేర్కొన్నారు. సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు మెంబర్ లు, ఇతర ప్రభుత్వ/ ప్రైవేట్ ఉద్యోగులు వారి మొబైల్ ఫోన్ల ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, జనగణన కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణనను నిబంధనల మేరకు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. ఎలాంటి లోపాలకు తావు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, కలెక్టరేట్ ఏవో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత- జిల్లా రవాణా శాఖ అధికారి వి.లక్ష్మణ్.

**(నేటి ప్రభాత దర్శిని ) రాజన్న సిరిసిల్ల జిల్లా** రవాణా శాఖ ఆఫీసులో సోమవారం ప్రజా పాలన ప్రగతి



ప్రణాళిక, 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ వాహనదారులందరూ భద్రత ప్రమాణాలను పాటించాలన్నారు. హెల్మెట్ ధరించడం సీట్ బెల్ట్ పెట్టుకోవడం నిదానంగా ప్రయాణించడం రోడ్డు భద్రత సూచనలు పాటించాలన్నారు. సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ప్రమాద రహిత సమాజం కోసం కృషి చేయాలని లక్ష్మణ్ కోరారు ప్రాణాలు అమూల్యమైనవని నివారణను సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. ఎవరికివారు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు జరగవని మద్యం తాగి వాహనాలను నడపవద్దని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆఫీసుకు వచ్చిన వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం వి ఐ పృథ్వీరాజ్ వర్మ, రవాణా శాఖ సిబ్బంది కల్పన, రమ్య, సౌమ్య పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత -- సురక్షితమైన ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత: డిఎస్పీ నాగేంద్రచారి

**రాజన్న సిరిసిల్ల జిల్లా..**
.తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణ పరిధిలో పలు వార్డు లలో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టి రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ప్రజలకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించి, వాటిని కచ్చితంగా పాటించాలని, సురక్షిత ప్రయాణానికి సంబంధించిన ప్రతిజ్ఞను చేయించారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత, సురక్షితమైన ప్రయాణం ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించినప్పుడే రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా నియంత్రించగలమన్నారు. రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు



పాటించకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈపరిస్థితిని మార్చేందుకు అవగాహన అత్యంత అవసరమని భావించి 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రూపొందించారని చెప్పారు. ద్విచక్ర వాహనాలు డ్రైవింగ్ చేసే వారితో పాటు వెనుక కూర్చునే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, వాహనం నడిపే సమయంలో సిట్ బెల్ట్ తప్పని సరిగా పెట్టుకోవాలన్నారు. రక్షణాత్మక డ్రైవింగ్ దృష్టి పెట్టాలని, అప్రమత్తంగా, సురక్షితంగా ఉండటం చాల కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, శ్రీకాంత్ సిబ్బంది వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు కోసం చర్యలు వేగవంతం చేయాలి.

**నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి కామారెడ్డి**
జిల్లాలో ఒక్కో నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయనున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి యోగితా రాణా ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఈ మేరకు ఆమె జిల్లా.కలెక్టర్ లు డీ ఈ వోలు, టీ జీ డబ్లు డీ ఎస్ ఇంజినీర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కామారెడ్డి జిల్లాలో ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో కే జీ నుండి పీ జి వరకు విద్యార్థులు చదువుకోవడానికి అనుకూలంగా ఉండే విధంగా ప్రభుత్వ పాఠశాల ఎల్లారెడ్డి ప్రాంగణాన్ని పరిశీలించి అందుకు అవసరమైన మౌలిక వసతులు, స్థలం పరిశీలించి లైన్ ఎస్టిమేష న్ లను వెంటనే రూపొందించవలసిందిగా ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ డి ఈ వో ,ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతున్న ఈ పాఠశాల ల ఏర్పాటులో త్వరిత గతిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# జన గణన పారదర్శకంగా చేపట్టాలి జిల్లా కలెక్టర్

**నేటి ప్రబాదదర్శిని ప్రతినిధి కామారెడ్డి**
జన గణనలో భాగంగా చేపట్టనున్న హౌస్ లిస్టింగ్ (ఇండ్ల గణన) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళీకేరి అన్నారు.



సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఇండ్ల గణన కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు.
జనగణన కార్యక్రమంలో భాగంగా మే 11వ తేదీ నుండి నిర్వహించే ఇండ్ల గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. హౌస్ లిస్టింగ్ ప్రక్రియలో భాగంగా ఇండ్ల జాబితా బ్లాక్ లను రూపొందించాలని, ఎన్యుమరేటర్లు,
సూపర్వైజర్ల నియామకం, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు క్షేత్ర స్థాయిలో పక్కాగా పర్యవేక్షించాలని, ఇండ్ల గణన, జనగణన జాబితా ప్రకారం అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హౌస్ లిస్టింగ్ ప్రక్రియను చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

# ఎల్లారెడ్డిపేట సబ్స్టేషన్లను తనిఖీ చేసిన టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి.

**వ్యవసాయ కనెక్షన్ల మంజూరు వేగవంతం**
**(నేటి ప్రభాత దర్శిని )రాజన్న సిరిసిల్ల జిల్లా**
ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ - 13



తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎన్పీడీసీఎల్) చైర్మన్ ఌ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలోని 132/33 కెవి , 33/11 కెవి సబ్స్టేషన్లను సోమవారం స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముందుగా ట్రాన్స్కో అధికారులతో మాట్లాడుతూ పవర్ ఫ్యాక్టర్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు . పవర్ ఫ్యాక్టర్ .9 వస్తుందని చెప్పగా , ఇంకా పవర్ ఫ్యాక్టర్ మెరుగుపరచుకోవాలని సూచించారు . ఓవర్ లోడ్ ఉన్న ఫీడర్ ఉన్న వాటిని బదలాయింపు చర్యలు చేపట్టాలని అలాగే కెపాసిటర్ బ్యాంకు లు పెట్టాలని అన్నారు . రైతులకు విద్యుత్ అంతరాయాలు కలగకుండా నిరంతరాయంగా సరఫరా అందించాలని ఆదేశించారు . అంతేకాక సబ్స్టేషన్ల యార్డ్ పరిసరాలను అన్నివేళలా శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు .

విద్యుత్ మౌలిక సదుపాయాల పై సీఎండీ చర్చిస్తూ వినియోగదారులకు , రైతులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించాలన్న సంకల్పంతో ముందుకు వెళ్లాలని చెప్పారు .

ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ సెస్ బాధ్యతలు స్వీకరించే సమయానికి (ఏప్రిల్ 1) పెండింగ్లో ఉన్న 2491 వ్యవసాయ విద్యుత్ దరఖాస్తులను గుర్తించి వీటిని వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని , ఇప్పటి వరకు 431 కనెక్షన్లు ఇచ్చామని మిగిలిన వాటిని నెలవారీ ప్రాతిపదికన పూర్తి చేయాలని క్షేత్రస్థాయి అధికారులకు (ూజుం/ూణజుం) లక్ష్యాలను నిర్దేశించామన్నారు . కొత్త కనెక్షన్ల కోసం వినియోగదారులు మీ-సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు .

సిరిసిల్ల పట్టణంలోని పవర్ లూమ్ యూనిట్లపై బిల్లింగ్ భారాన్ని తగ్గించేందుకు, వాటి టారిఫ్ కేటగిరీని 'కేటగిరీ-×××' నుండి 'కేటగిరీ-×ఌ'కి మారుస్తూ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు . నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం ఎన్పీడీసీఎల్ ఇప్పటికే దాదాపు ?2.0 నుండి ?2.5 కోట్ల వ్యయంతో సుమారు 80 సంఖ్యలో 33/11 ఎఌ సబ్స్టేషన్లను నిర్మించామని వెల్లడించారు . అనవసరమైన ట్రిప్పింగ్లను తగ్గించేందుకు ప్రతి సబ్స్టేషన్లో అత్యాధునిక ట్రాన్స్ఫార్మర్లు , బ్రేకర్లను ఏర్పాటు చేశామని తెలిపారు భవిష్యత్తు అవసరాల కోసం 45 కోట్ల అంచనా వ్యయంతో మరో 15 కొత్త సబ్స్టేషన్లను మంజూరు చేశామని చెప్పారు వీటిలో కొన్నింటికి ఇప్పటికే ప్రజాప్రతినిధుల సమక్షంలో భూమి పూజ పూర్తయిందని ఈ పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని అన్నారు .

గతంలో సెస్ హయాంలో ఒకే బ్రేకర్ ద్వారా 2-3 ఫీడర్లను అనుసంధానించడం వల్ల తరచుగా అంతరాయాలు కలిగేవి. దీనిని పరిష్కరించేందుకు 1.5 కోట్ల వ్యయంతో అదనంగా 20 బ్రేకర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ఈ పనులు 15-20 రోజుల్లో పూర్తవుతాయని వివరించారు .

విద్యుత్ నిరంతరాయంగా అందేలా సుమారు 30 కోట్ల వ్యయంతో 33 ఎఌ ఇంటర్ లింకింగ్ లైన్లను వేశామని చెప్పారు దీనివల్ల ఒక ఫీడర్లో సమస్య వచ్చినామరో మార్గం ద్వారా విద్యుత్ సరఫరా చేసే వీలుంటుంది అన్నారు .

ఇతర 17 జిల్లాల మాదిరిగానే సిరిసిల్లలో కూడా ఖూాజ విధానాన్ని అమలు చేస్తున్నామని దీనివల్ల సర్వీస్ కనెక్షన్ ఛార్జీలు సరళతరం చేయబడ్డాయి . గతంలో వినియోగదారులు చెల్లించే 20,000 నుండి 60,000 వరకు ఉన్న ా=జ ఛార్జీలను రద్దు చేశామని చెప్పారు . వినియోగదారులు చెల్లించాల్సిన రుసుము: వ్యవసాయ కనెక్షన్ల కోసం కేవలం కిలోవాట్కు 1,000 మాత్రమే అన్నారు .

నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే "గృహ జ్యోతి" పథకాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని , అర్హులైన వారు సంబంధిత పత్రాలతో స్థానిక ఏఈ (ూాజు) కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

'పొలం బాట/ప్రజా బాట' కార్యక్రమంలో భాగంగా వదులుగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేయడం, మధ్యలో స్తంభాలను ఏర్పాటు చేయడం వంటి పనులను వేగవంతం చేశామని , అత్యవసర పరిస్థితుల కోసం 1000కి పైగా విద్యుత్ స్తంభాలను సిరిసిల్లలో సిద్ధంగా ఉంచామని కరీంనగర్ స్టోర్స్ నుండి 5 కోట్ల విలువైన మెటీరియల్ ఇప్పటికే సిరిసిల్లకు తరలించామన్నారు .

అంచనాలు మరియు పనుల అమలులో పారదర్శకత కోసం 'హూూా' ఆధారిత సాఫ్ట్ వేర్ విధానాన్ని ప్రవేశపెట్టి, ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చామని ఉన్నతాధికారులు నిరంతరం సిరిసిల్లలో పర్యటిస్తూ పనులను పర్యవేక్షిస్తారన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా వినియోగదారులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ను అందించేందుకు ఎన్పీడీసీఎల్ కట్టుబడి ఉందని ఈ క్రమంలో వినియోగదారులు నెలవారీ విద్యుత్ బిల్లులను క్రమం తప్పకుండా చెల్లించాలని , గృహ జ్యోతి వంటి ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు .

సీఎండీ వెంట రాజన్న సిరిసిల్ల సూపెరింటెండింగ్ ఇంజనీర్ బేతి బిక్షపతి, డివిజనల్ ఇంజనీర్ ఎన్ అంజయ్య తో పాటు ఏడీఈ శ్రీనివాస్, రాజలింగం , ఏ ఈ పృథ్విదర్ , ఏ ఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు .

# క్షేత్ర సహాయకులకు నగదు బహుమతి

**అందజేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి ప్రభాత దర్శిని ప్రతినిధి కరుణాకర్**

కమీషనర్ పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, హైదరాబాద్ ఆదేశానుసారం కామారెడ్డి ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లావ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎన్ఎమ్ఎమ్ఎస్ (చీవీమీ) యాప్‌లో ముఖ గుర్తింపు ఆధారిత నమోదు ద్వారా అత్యధిక కూలీల హాజరు నమోదును చేసిన క్షేత్ర సహాయకులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సత్కరించారు. నాగిరెడ్డిపేట్ మండలం, లింగంపల్లి కలాన్ గ్రామానికి చెందిన ఎస్. అంజయ్య (238 కూలీల నమోదు), సదాశివనగర్ మండలం, మర్కల్ గ్రామానికి చెందిన కె.



రాములు (216 కూలీల నమోదు), బిక్కనూరు మండలం, తిప్పాపూర్ గ్రామానికి చెందిన కె. నరేష్ (197 కూలీల నమోదు) అను క్షేత్ర సహాయకులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక్కొక్కరికి రూ. 1000 నగదు బహుమతి అందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మధుమోహన్ , జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. సురేందర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మద్దికుంట ప్రీ ప్రైమరి పాఠశాల లో యూనిఫామ్ లు పంపిణీ



**నేటి ప్రభాతు దర్శిని ప్రతినిధి కరుణాకర్**

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామంలో గత సంవత్సరం మంజూరైన ప్రీ ప్రైమరీ స్కూల్ లో విద్యార్థులకు నూతనంగా వచ్చిన యూనిఫామ్స్ హెడ్మాస్టర్ రాజన్న చేత జరిగింది. ఆయన మాట్లాడుతూగ్రామ ప్రజలు మనవి ఏమనగా మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించండి. మీ పిల్లలకు మేము మంచి చదువు చెప్పిస్తాం. వారి భవిష్యత్ బాధ్యత. మీ పిల్లలకు మంచి ఆహారం. చదువు. అందిస్తాం గ్రామ ప్రజలు. తల్లి తండ్రులు. యువత. కూడా సహకరించగలరు. అని వేడుకుంటున్నారు

# నేషనల్ హైవేస్ అంబులెన్స్ ప్రారంభం

**ఏప్రిల్ 13జనగామ**

**ప్రాణ రక్షణలో కీలక అడుగు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**










99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ -- అలైవ్" కింద రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా నేషనల్ హైవేస్ (యాదాద్రి - వరంగల్ ఎన్హెచ్ - 163) అధ్వర్యంలో ఆధునిక సదుపాయాలతో కూడిన నూతన అంబులెన్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో చేపట్టిన కార్యక్రమంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నూతన అంబులెన్స్ కు జెండా ఊపి ప్రారంభించారు. ఈ అంబులెన్స్ ద్వారా జాతీయ రహదారిపై జరిగే ప్రమాదాల సమయంలో గాయపడిన వారికి తక్షణమే అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వీలు కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల సమయంలో "గోల్డెన్ అవర్" లో అందించే వైద్య సేవలు ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కొత్త అంబులెన్స్ ఆధునిక వైద్య పరికరాలతో సన్నద్ధంగా ఉండి, ప్రమాద బాధితులను సమీప ఆసుపత్రులకు వేగంగా తరలించేందుకు ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్హెచ్ఏఐ పీడీ భరద్వాజ్, ఆర్టీవో శ్రీనివాస్ గౌడ్, ఆర్టీఏ సభ్యులు చిలువేరు అభి గౌడ్, ఇతర సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు, పోలీసు, ఎన్హెచ్ఏఐ సిబ్బంది, పాల్గొన్నారు.

# మండల రెడ్డి సంఘం నూతన కార్యవర్గం



**నేటి భారత దర్శిని**

అధ్యక్షులు:
కుంబాల సుధాకర్ రెడ్డి - (పదిర )
ఉపాధ్యక్షులు:
గోగూరి శ్రీనివాస్ రెడ్డి - (గొల్లపల్లి)
పొన్నాల కార్తీక్ రెడ్డి - (వెంకటాపూర్)
గోగూరి శ్రీనివాస్ రెడ్డి - (నారాయణపూర్)
గోగూరి ప్రదీప్ రెడ్డి - (అక్కపల్లి)
జంగ రాంరెడ్డి - (దుమల)
ప్రధాన కార్యదర్శి:
జంగ పద్మారెడ్డి - (బండలింగంపల్లి)
పారిపెల్లి సంజీవ్ రెడ్డి - (ఎల్లారెడ్డిపేట)
కోశాధికారి:
వంగ శ్రీకాంత్ రెడ్డి - (ఎల్లారెడ్డిపేట)
రైటర్:
గుర్రాల చంద్రమోహన్ రెడ్డి - (గొల్లపల్లి)
కార్యదర్శి
గూడ పద్మారెడ్డి - (కోరుట్లపేట)
నేవూరి శ్రీనివాస్ రెడ్డి - (ఎల్లారెడ్డిపేట)
గుండం శ్రీనివాస్ రెడ్డి - (బండలింగంపల్లి)
కార్యవర్గ సభ్యులు:
ఇప్ప దేవేందర్ రెడ్డి - (దుమల)
గట్టు మధుకర్ రెడ్డి - (హరిదాస్ నగర్)
మద్దుల పద్మారెడ్డి - (పదిర)
శంకరయ్యగారి శ్రీనివాస్ రెడ్డి - (ఎల్లారెడ్డిపేట)
ఉచ్చిడి కిషన్ రెడ్డి - (బొప్పాపూర్)
కొండాపురం సతీష్ రెడ్డి - (బొప్పాపూర్)
పాతురి లక్ష్మారెడ్డి - (గొల్లపల్లి)
నాగల్లి వెంకట్ రెడ్డి - (అల్మాస్పూర్)
ఉచ్చిడి సురేందర్ రెడ్డి - (అల్మాస్పూర్ )
పబ్బతి చంద్రారెడ్డి - (భాకురూపల్లి)
ముఖ్య సలహాదారులు:
గుండాడి వెంకట్ రెడ్డి (ఎల్లారెడ్డి పేట్)
జంగ అంజిరెడ్డి (బండలింగం పల్లి)
గన్న మల్లారెడ్డి (ఎల్లారెడ్డి పేట్)
సలహాదారులు:
గుండం సుధాకర్ రెడ్డి (ఎల్లారెడ్డిపేట్)
రాగుల ఎల్లారెడ్డి (ఎల్లారెడ్డిపేట)
డాక్టర్ అమరేందర్ రెడ్డి (ఎల్లారెడ్డి పేట్)
ముత్యాల శ్రీనివాస్ రెడ్డి (బొప్పాపూర్ )
నాయిని భాస్కర్ రెడ్డి (బొప్పాపూర్)
బందారపు లక్ష్మారెడ్డి (ఎల్లారెడ్డి పేట్)
జంకె ప్రవీణ్ రెడ్డి (అక్కపల్లి)
గుర్రాల రాజిరెడ్డి (గొల్లపల్లి )
మోతే దేవిరెడ్డి (నారాయణ పూర్)
ఇప్ప రవీందర్ రెడ్డి (దుమాల)
ఎలుసని సుధీర్ రెడ్డి (బండలింగం పల్లి)
సద్ది లక్ష్మారెడ్డి (ఎల్లారెడ్డి పేట)

# ట్రస్టు ఆధ్వర్యంలో దాతలు అందిస్తున్న సహకారంతో 1819 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన

**నేటి భారత దర్శిని వేములవాడ ప్రతినిధి**

కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున లక్ష్మీగణపతి, రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద 50మంది పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా ఉగిలే శ్రేష్ఠ పుట్టినరోజు సందర్భంగా అమెరికా నుండి అమ్మ నాన్న ఉగిలే సుధీర్ స్వాతి దంపతులు మరియు నానమ్మ ఉగిలే అమ్మాయి, రాపెల్లి శివప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా వీరి అమ్మ నాన్న గారైన రాపెల్లి శ్రీధర్ లావణ్య దంపతులు, శివుడికి ప్రీతికరమైన రోజు సోమవారం పురస్కరించు కుని జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ దంపతులు చిరంజీవి చందుపట్ల హయాన్ క్రితిక్ పుట్టినరోజు సందర్భంగా గోదావరిఖని 8వ.ఇంక్లైన్ వాస్తవ్యులు చందుపట్ల మధుకర్ రెడ్డి అంజలి దంపతులు, అమ్మమ్మ తాతయ్య గారైన దండ రాజిరెడ్డి సునీత దంపతులు, చిరంజీవి చింతలతడెం శ్రీహర్ష్ పుట్టినరోజు సందర్భంగా అమ్మ నాన్న గారైన అశోక్ లాస్య దంపతులు శాశ్వతదాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహాలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్




మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

దంపతులు నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు శిరీష సాయిచంద్ర దంపతులు శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారని మీయొక్క పుట్టిన రోజు పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్య క్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్కపూట భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 9246939388 నంబరుకు సంప్ర దించాలని, ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నాగుల చంద్రశేఖర్ సగ్గు రాహూల్ పసుల శ్రీధర్ ఉగిలే అమ్మాయి పాల్గొన్నారు

# పిడిఎస్ దందా ఆగేనా..?

## గతంలో పలు ఘనలు అధికారులు పర్యవేక్షించేనా..?

**నేటి ప్రభాత దర్శిని, బాన్సువాడ**

ప్రస్తుతం పేదలకు ఇబ్బందులు కలుగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూడు నెలల రేషన్ బియ్యం ను పంపిణీ చేస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. గతంలో నెల నెల రేషన్ బియ్యం పంపిణీ జరుగుతుండగా లబ్ధిదారుల నుంచి కొనుగోలు చేసిన ఆయా రైస్ డిపోలు ఆ బియ్యాన్ని అక్రమంగా పలు మిల్లులకు తరలిస్తున్నారు. ఇదే బియ్యాన్ని ఆ మిల్లుల యజమానులు రిసైక్లింగ్ చేసి మళ్లీ ప్రభుత్వానికి అప్పగిస్తున్నట్లు తెలుస్తుంది. కామారెడ్డి జిల్లా బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలంలోని ఆయా రైస్ మిల్లుల పిడిఎస్ దందాపై ప్రత్యే కథనం.

**గతంలో పలు కేసులు...**

బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలంలో గతంలో పలు రైస్ మిల్లులకు భారీగా పిడిఎస్ బియ్యం తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నా ఘటనలు ఉన్నాయి. దీనికి తోడు బీర్కూర్ ఉమ్మడి మండలంలో రెండు, మూడు నెలల క్రితమే కొన్ని పిడిఎస్ బియ్యం మిల్లులకు తరలిస్తుండగా అధికారులు పట్టుకున్నారు. వారిపై చర్యలు సైతం తీసుకున్నారు. ఓ మిల్లు ను పది రోజుల వరకు మూసి ఉంచిన ఘటన సైతం ఉంది.

**అర్ధరాత్రి వస్తున్న పిడిఎస్..?**

గతంలో ఆయా ప్రాంతాల నుంచి బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలంలోని పలు మిల్లులకు పిడిఎస్ భారీగా వస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయం పలు పత్రికల్లో గతంలో



కథనాలు ప్రచురితం కావడంతో అధికారులు పర్యవేక్షణ పెట్టగా నస్రుల్లాబాద్, బీర్కూర్ మండలాల్లో భారీగా పిడిఎస్ బియ్యంను పోలీసులు, అధికారులు పట్టుకున్నారు. ప్రస్తుతం మూడు నెలల రేషన్ బియ్యం లబ్దిదారులకు అందగా గ్రామాల్లో తిరుగుతూ కొందరు బియ్యం సేకరించగా, మరికొందరు రైస్ డిపోలు ఈ రేషన్ బియ్యం కొనుగోలు చేసి పలు మిల్లులకు తరలిస్తున్నట్లు తెలుస్తుంది.

**అధికారులు పర్యవేక్షణ పెట్టేనా...?**

బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలలో పిడిఎస్ దందాపై భారీగా ఆరోపణలు వెల్లువెతుతున్నాయి. ఈ విషయంపై అధికారులు పర్యవేక్షణ పెడితే ఈ పిడిఎస్ దందాను అరికట్టవచ్చు. మరీ అధికారులు పిడిఎస్ దందాపై పర్యవేక్షణ పెడతారా..? లేదా..? అనేది వేచి చూడాల్సిందే.

# తులం బంగారం ఏది?.. రూ.2500 ఏమయ్యాయి?.. ఎమ్మెల్యేను నిలదీసిన మహిళలు..!

**తాండూర్, ఏప్రిల్ 13 :** తాండూర్‌లో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం ఎఱఅశీస)కు చుక్కెదురైంది. తులం బంగారం ఏది?.. రూ. 2500 ఏమయ్యాయి? అని మహిళలు ఎమ్మెల్యేను నిలదీశారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం రాత్రి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వినోద్ చెక్కులు పంపిణీ



చేస్తుండగా.. మాకిచ్చిన హామీల ఊసేది అని మహిళలు ప్రశ్నించారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను, ఆ పార్టీ ప్రజా ప్రతినిధులను మహిళలు ఎక్కడిక్కడ హామీలు అమలు ఇంకెప్పుడు? అని ప్రశ్నిస్తున్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్‌కు కూడా మహిళల నిరసన సెగ తాకింది. తాండూరుకు చెందిన మంచెర్ల పోచమల్లు అనే మహిళ, కిష్టంపేట గ్రామానికి చెందిన శాలిగామా పద్మలు "కల్యాణ లక్ష్మి పథకంలో ప్రభుత్వం ఇస్తానన్న తులం బంగారం ఏది?, మహిళలకు మంజూరు చేస్తామన్న రూ. 2,500 ఏవి?" అని ఎమ్మెల్యేను నిలదీశారు.

# సంగారెడ్డి జిల్లాలో అరుదైన ఖనిజాలు.. పర్వతపూర్ బ్లాక్‌లో టైటానియం, లేటరైట్ నిక్షేపాలు

**సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి జిల్లాలో అరుదైన ఖనిజ నిక్షేపాలు సమృద్ధిగా ఉన్నట్లు జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (+ూ×) గుర్తించింది. జహీరాబాద్‌కు కేవలం 15 కిలోమీటర్ల దూరంలోని పర్వత పూర్ ప్రాంతంలో వనేడియం, టైటానియం, అల్యూమినస్ లేటరైట్ వంటి విలువైన ఖనిజ బ్లాకులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఖనిజాల వెలికితీత కోసం ఈ-వేలం ప్రక్రియను కేంద్ర గనుల శాఖ ఇప్పటికే ప్రారంభించింది. ఈ వేలంపై జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు అవగాహన కల్పించేందుకు కేంద్ర గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి నేతృత్వంలో నేడు హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో భారీ రోడ్‌షోను నిర్వహిస్తున్నారు. జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనం ప్రకారం.. సుమారు 335.50 హెక్టార్ల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్న పర్వతపూర్ బ్లాక్‌లో దాదాపు 15.25 మిలియన్ టన్నుల వనేడియం నిక్షేపాలు ఉన్నట్లు తేలింది. వనేడియం అనేది అత్యంత అరుదైన ఖనిజం, దీనిని ప్రధానంగా స్టీల్ తయారీలో బలాన్ని



పెంచడానికి, అత్యాధునిక బ్యాటరీల తయారీలో ఉపయోగిస్తారు. వీటితో పాటు 87 మిలియన్ టన్నుల అల్యూమినస్ లేటరైట్ నిక్షేపాలు కూడా ఇక్కడ లభ్యమవుతున్నాయి. ఇవన్నీ ఎయిర్‌క్రాఫ్ట్ తయారీ, రక్షణ రంగం, స్వచ్ఛ ఇంధన సాంకేతికతలకు వెన్నెముక వంటివని నిపుణులు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా ఏడో విడతలో భాగంగా వేలం వేస్తున్న 19 కీలక ఖనిజ బ్లాకుల్లో పర్వతపూర్ ఒకటి. ఇందులో టంగ్‌స్టన్, లిథియం వంటి భవిష్యత్ అవసరాలకు కీలకమైన ఖనిజాలు కూడా ఉన్నాయి. పర్వతపూర్ బ్లాక్ రోడ్డు, రైలు మార్గాలకు చేరువలో ఉండటం వల్ల రవాణా పరంగా పెట్టుబడిదారులకు ఇది గొప్ప అవకాశంగా కనిపిస్తోంది. ఈ మైనింగ్ ప్రాజెక్టులు పట్టాలెక్కితే స్థానికంగా ఉపాధి పెరగడమే కాకుండా.. రక్షణ, పారిశ్రామిక రంగాల్లో భారత్ స్వయంసమృద్ధి సాధించేందుకు తెలంగాణ గనులు కీలక పాత్ర పోషించనున్నాయి. కాగా, ఏపీలోనూ అరుదైన ఖనిజాలను గుర్తించారు. కేంద్రం ఇటీవల ప్రకటించిన రేర్ ఎర్త్ మినరల్స్ కారిడార్‌లో అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు స్థానం దక్కింది. ఈ మేరకు అక్కడ ఖనిజాల కోసం అన్వేషణ చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఈ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో లాంథనం, ప్రాసోడైమియం, స్కాండియం, జిర్కోనియం, లిథియం, నియోబియం, నియోడైమియం, సిరియం ఉన్నట్లు గుర్తించారు. ఈ ఖనిజాలను ఎయిర్‌క్రాఫ్ట్స్, స్మార్ట్‌ఫోన్లు,., విండ్ టర్బైన్స్, కంప్యూటర్లు వంటి వాటిలో ఉపయోగిస్తారని తెలిసింది.

# ఏ పార్టీతో పొత్తు పెట్టుకోం: టీబీజేపీ చీఫ్ రాంచందర్ రావు

**నిర్మల్, ఏప్రిల్ 13:** పొత్తులపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు( సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయం సాధించడాన్ని పురస్కరించుకుని నిర్మల్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో బీజేపీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. ఖానాపూర్‌లో బీఆర్ఎస్‌తో జరిగిన పొత్తు స్థానిక నాయకుల మధ్య మాత్రమే జరిగిందని.. పార్టీ స్థాయిలో కాదని వివరించారు. ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, పోలీసుల బలంతో గుండాయిజం చేసినా ప్రజలు బీజేపీకి మద్దతు ఇచ్చి పట్టం కట్టారని అన్నారు. కాంగ్రెస్ అధికారబలం ఖానాపూర్‌లో పనిచేయలేదని ఆయన పేర్కొన్నారు. సీఎం రేవంత్ వ్యాఖ్యలు బాధాకరం. తలసరి ఆదాయం ఉంటేనే అసెంబ్లీ సీట్లు పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని రాంచందర్ రావు విమర్శించారు. ఈ వ్యాఖ్యలు పేదవారిని, వెనుకబడిన ప్రాంతాల



అభివృద్ధిని అణచివేయాలనే ఉద్దేశంతో చేసినట్లుగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ మహిళల హక్కుల గురించి మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బీజేపీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంతో ఏప్రిల్ 16న మహిళా రిజర్వేషన్ కోసం ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టనుందని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు వెల్లడించారు.

# తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై టీపీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు?

**నిజామాబాద్, ఏప్రిల్ 13:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్(కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని, ఇబ్బందులు ఉన్న విషయం పోచారం శ్రీనివాస్ రెడ్డికి తెలుసని అన్నారు. కొంచెం ఓపిక పట్టాలని, త్వరలోనే అన్నీ సర్దుకుంటాయని స్పష్టం చేశారు. కేటీఆర్ రెండు విషయాలు స్పష్టంగా ఒప్పుకున్నారని.. దోపిడీ దౌర్జన్యం చేశామని అంగీకరించారని మహేశ్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పాదయాత్ర చేయవచ్చుని.. స్వాగతిసా_్తమని తెలిపారు. అయితే పాదయాత్రలో ప్రజలకు వాస్తవాలు చెప్పాలని సూచించారు. గత 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసానికి పాల్పడిందని టీపీసీసీ చీఫ్ ఆరోపించారు.



సింగరేణిలో విద్యుత్ కొనుగోళ్లలో బీఆర్ఎస్ అవినీతి చెరిపేస్తే చెదిరేది కాదని వ్యాఖ్యానించారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు కలిసి భారతీయ జనతా రాష్ట్ర సమితిగా మార్చినా తమకు ఇబ్బంది లేదని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని ధీమా వ్యక్తం చేశారు. కవితకు తమకు ఏంటి సంబంధం అని ప్రశ్నించారు.

# పంజాగుట్ట పోలీస్ స్టేషన్ వద్ద హైడ్రామా. మంగ్లీ అడ్వకేట్‌కు డ్రంకైన్ టెస్ట్

**హైదరాబాద్, ఏప్రిల్13 :** హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మంగ్లీ కేసుకు సంబంధించిన ఫిర్యాదు చేయడానికి వచ్చిన తన అడ్వకేట్‌తో పోలీసుల మధ్య జరిగిన ఘటన హైడ్రామాగా మారింది. మంగ్లీ కేసులో బాధితుల తరఫున ఫిర్యాదు ఇవ్వడానికి అడ్వకేట్ సుబ్బారావు పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. అయితే బాధితులను వెంట తీసుకుని వస్తేనే ఫిర్యాదు స్వీకరిస్తామని ఇన్‌స్పెక్టర్ స్పష్టం చేసినట్లు సమాచారం. మద్యం అనుమానంఈ సమయంలో అడ్వకేట్ సుబ్బారావు ప్రవర్తనపై ఇన్‌స్పెక్టర్ అనుమానం వ్యక్తం చేశారు. ఆయన మద్యం సేవించారా లేదా అనే విషయాన్ని నిర్ధారించేందుకు డ్రంకన్ టెస్ట్ చేయాలని నిర్ణయించారు. టెస్ట్ చేసిన తర్వాత మాత్రమే స్టేషన్‌లోకి అనుమతిస్తామని పోలీసులు తెలిపారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత, వాగ్వాదం చోటుచేసుకుంది. డ్రంకన్ టెస్ట్ ఫలితం. చివరికి పోలీసులు అడ్వకేట్‌కు డ్రంకన్




టెస్ట్ నిర్వహించారు. ఆ టెస్ట్‌లో 27 పాయింట్లు నమోదైనట్లు సమాచారం. అడ్వకేట్ సుబ్బారావు కూడా తాను రాత్రి మద్యం సేవించినట్లు అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కాసేపు గందరగోళం నెలకొంది. అక్కడికి వచ్చిన ఇతరులు కూడా ఈ పరిణామాలను గమనించారు. పోలీసుల వైఖరి.. తమ విధి నిర్వహణలో భాగంగా నియమ, నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని పోలీసులు స్పష్టం చేశారు. స్టేషన్‌లోకి వచ్చే వ్యక్తులు సక్రమంగా ఉండాలని భావించి ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. మంగ్లీ కేసు నేపథ్యంలో జరిగిన ఈ పరిణామం మరింత ఆసక్తి రేకెత్తిస్తోంది. హైదరాబాద్, ఏప్రిల్13 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ గాయని మంగ్లీ కేసులో () బాధితుల తరఫున ఫిర్యాదు ఇవ్వడానికి అడ్వకేట్ సుబ్బారావు పోలీస్ స్టేషన్‌కు ఈరోజు (సోమవారం) ఉదయం వచ్చారు. ఈ క్రమంలో ఆయనకు పోలీసులు డ్రంకెన్ టెస్ట్ చేశారు. ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ క్లారిటీ ఇచ్చారు. డ్రంకెన్ టెస్టులో అడ్వకేట్ సుబ్బారావుకు 27 పాయింట్లు.. ఏబీఎన్ ఆంధ్ర జ్యోతితో ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడారు. అడ్వకేట్ సుబ్బారావు మద్యం సేవించారనే అనుమానం తమకు వచ్చిందని.. అందులో భాగంగానే ఆయనకు డ్రంకెన్ టెస్ట్ నిర్వహించామని తెలిపారు. ఈ టెస్టులో ఆయనకు 27 పాయింట్లు వచ్చాయని వెల్లడించారు. ఆయన మద్యం సేవించి పోలీస్ స్టేషన్‌కు రావడంతో.. చర్యలు తీసుకునే విషయంపై పరిశీలిస్తామని అన్నారు. పోలీస్ స్టేషన్ పబ్లిక్ ప్రాపర్టీ.. పోలీస్ స్టేషన్‌కి వచ్చేవారికి కొన్ని నిబంధనలు వర్తిస్తాయని ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ పేర్కొన్నారు. ఆధారాలు ఇవ్వలేదు.. ప్రముఖ గాయని మంగ్లీ తనను బెదిరించారని అడ్వకేట్ సుబ్బారావు ఫిర్యాదు చేశారని ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు. అతను ఇచ్చిన ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని తెలిపారు. అందుకు తగిన ఆధారాలు ఇవ్వాలని ఆయనకు సమాచారం ఇచ్చామని.. ఇప్పటికీ అడ్వకేట్ ఆధారాలు ఇవ్వలేదని అన్నారు. మంగ్లీ కూడా అడ్వకేట్ సుబ్బారావు తనపట్ల అభ్యంతరకరంగా ప్రవర్తించారని ఫిర్యాదు చేశారని అన్నారు. ఆమె ఫిర్యాదుపై న్యాయస్థానం నుంచి అనుమతి వచ్చాక ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

# కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ - పరీక్షల వేగం కోసం స్టీరింగ్ కమిటీ ఏర్పాటు

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని బ్యారేజీల పునరుద్ధరణ పనుల వేగవంతంపై సర్కార్ దృష్టి సారించింది. వేల కోట్ల విలువైన సాగునీటి పథకాన్ని సాధ్యమైనంత త్వరగా వినియోగంలోకి తెచ్చేలా కసరత్తు చేస్తోంది. అందుకు అనుగుణంగా బ్యారేజీల పునరుద్ధరణకు పరీక్షిత్ మెహ్రా నేతృత్వంలో స్టీరింగ్ కమిటీ ఏర్పాట్లు చేసినట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు. మేడిగడ్డను కనీసం పాక్షికంగానైనా వినియోగంలోకి తేవాలని మంత్రి సూచించారు. పర్యవేక్షణ కోసం స్టీరింగ్ కమిటీ ఏర్పాటు : కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనుల పర్యవేక్షణకు నీటిపారుదల రంగ నిపుణుడు కర్నల్ పరీక్షిత్ మెహ్రా కన్వీనర్‌గా అత్యున్నత స్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. సచివాలయంలో అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. పనుల పురోగతిని సమీక్షించేందుకు ఈ కమిటీ వారానికి రెండు సార్లు సమావేశాలు నిర్వహిస్తుందని వెల్లడించారు. అవసరమైతే



తాను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొంటానని రోజూ పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేకాధికారిని నియమించాలని యంత్రాంగానికి మంత్రి నిర్దేశించారు. పునరావాస డిజైన్ల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశాలు : నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, విజిలెన్స్ కమిషన్ తదితర చట్టబద్ధ సంస్థలు ఇప్పటికే మూడు బ్యారేజీల ఫౌండేషన్, డిజైన్, ప్రణాళిక, అమలు అంశాల్లో తీవ్రమైన లోపాలను గుర్తించాయని మంత్రి పేర్కొన్నారు. మూడు బ్యారేజీల మరమ్మతుల ప్రక్రియలో 2027, 2028 సంవత్సరాలను అధికారులు కీలకం గా పరిగణించాలని దిశానిర్దేశం చేశారు. నిర్దేశిత గడువులోనే అన్నా రం, సుందిళ్ల పనులు పూర్తవు తాయని సూచనప్రాయంగా వెల్లడిం చా రు. అదే సమయంలో మేడిగడ్డ కొంత భాగాన్నీ పూర్తి చేస్తామన్న నమ్మకం ఉందన్నారు. బ్యారేజీల పునరావాస డిజైన్లు ఇచ్చేందుకు ప్రభు త్వం ఆఫ్రి ఇండియాకు బాధ్యతలు అప్పగించిందన్న ఉత్తమ్ వారంలో డిజైన్ల ప్రక్రియను పూర్తి చేయాలని అధికార్లను ఆదేశి ంచారు. 45 రోజులపాటు నిరంతరం పరీక్షలు నిర్వహణ : నిర్మాణ సంస్థలు ఈ విషయంలో ఏవైనా సందేహాలుంటే నీటిపారుదలశాఖ కార్యదర్శి శ్రీధర్, కర్నల్ పరీక్షిత్ మెహ్రాతో నిరంతరం సంప్రదింపుల్లో ఉండాలని మంత్రి ఉత్తమ్ సూచించారు. డిజైన్ల ప్రక్రియకు సంబంధించి భూభౌతిక, భూసాంకేతిక, మట్టి, హైడ్రాలిక్ మోడలింగ్ వంటి అన్ని అధ్యయ నాలు సమగ్రంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. 45 రోజులపాటు నిరంతరం పరీక్షలు నిర్వహించేలా బ్యారేజీల ప్రాంతాల్లోనే ఉండాల న్న మంత్రి ఉత్తమ్ వారికి నిర్మాణ సంస్థలు పూర్తి సహకారం అందించాలని నిర్దేశించారు. సీడబ్ల్యూ పీఆర్ఎస్ ఆధ్వర్యంలో పనులు : ఇటీవల కాళేశ్వరం మరమ్మతుల కోసం ఏజెన్సీలన్నింటినీ అప్రమత్తం చేసి, పనుల్లో వేగం పెంచాలని రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ సీడబ్ల్యూపీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న పరీక్షలు, నమూనాల సేకరణను వర్షాకాలం ప్రారంభానికి ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. నీటి పారుదల శాఖ, సీబ్ల్యూపీఆర్?ఎస్?, బ్యారేజీల నిర్మాణ సంస్థలు, డిజైన్ సభ్యులు ఉండేలా చూడాలన్నారు. మేడిగడ్డలో కుంగిపోయిన పిల్లరే కాకుండా మొత్తం 1.6 కి.మీ బ్యారేజీని అధ్యయనం చేయాల్సి ఉంటుందని ఇంజినీర్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

# సమ్మెకు సిద్ధమవుతున్న ఆర్టీసీ కార్మికులు.. చర్చలపై ఉత్కంఠ

**హైదరాబాద్ , ఏప్రిల్13 ():** తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మె హెచ్చరికలతో ఉద్రిక్తత నెలకొంది. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే ఈ నెల 20వ తేదీ నుంచి సమ్మెకు వెళ్లాలని ఆర్టీసీ జేఏసీ స్పష్టం చేయడంతో పరిస్థితి కీలక దశకు చేరుకుంది. చర్చలకు కార్మిక సంఘాలు సిద్ధం..(సోమవారం) సాయంత్రం 4 గంటలకు లేబర్ కమిషనర్‌తో ఆర్టీసీ జేఏసీ ప్రతినిధులు చర్చలు జరపనున్నారు. ఈ సమావేశం ఫలితాలపై కార్మికుల భవిష్యత్ నిర్ణయం ఆధారపడి ఉంటుంది. చర్చల అనంతరం సమ్మె తేదీపై అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు జేఏసీ వర్గాలు తెలిపాయి. భారీగా హాజరుకావాలని పిలుపు.. లేబర్ కమిషనర్ కార్యాలయం వద్దకు భారీ సంఖ్యలో కార్మికులు చేరుకోవాలని జేఏసీ పిలుపునిచ్చింది. తమ డిమాండ్లకు ప్రభుత్వం స్పందన ఇవ్వాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. సమ్మె హెచ్చరిక..ప్రభుత్వం తమ సమస్యలపై తక్షణ స్పందన ఇవ్వకపోతే సమ్మె తప్పదని జేఏసీ స్పష్టం చేసింది. ఇప్పటికే మార్చి 13వ తేదీన యాజమాన్యానికి సమ్మె నోటీసు



అందజేసినట్లు వెల్లడించింది. ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన స్పందన రాలేదని కార్మిక సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. డిమాండ్లు.. అసంతృప్తి..ఆర్టీసీ కార్మికుల వేతనాలు, సర్వీస్ సమస్యలు, బెనిఫిట్స్ వంటి అంశాలపై దీర్ఘకాలంగా అసంతృప్తితో ఉన్నారు. సమస్యలు పరిష్కరించకపోవడం వల్ల ఆందోళన తీవ్రత పెరుగుతోంది. ప్రభుత్వంపై ఆరోపణలు. .సమ్మెకు వెళ్లాల్సి వస్తే దాని బాధ్యత ప్రభుత్వానిదేనని జేఏసీ నాయకులు హెచ్చరించారు. కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడం వల్లే పరిస్థితి ఈ దశకు చేరిందని వారు పేర్కొన్నారు. రవాణా వ్యవస్థపై ప్రభావం.

# రేవంత్ రెడ్డి డిస్కో డాన్స్ చేసినా మూసీ ప్రాజెక్టును అడ్డుకుని తీరుతాం




**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి శివతాండవం చేసినా డిస్కో డాన్స్ చేసినా మూసీ ప్రాజెక్టును అడ్డుకుని తీరుతాం అని బీఆర్ఎస్ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మూసీ నది బఫర్ జోన్ 50 మీటర్లు అన్నప్పుడు, 500 మీటర్ల దూరం ఉన్న వాళ్లకి నోటీసులు ఎందుకు ఇచ్చారు? అని ప్రశ్నించారు. ఇది రియల్ ఎస్టేట్ దందా కాదా? అని నిలదీశారు. నిలువనీడ లేకుండా పేదల ఇండ్లు కూల్చేసి ఇష్టారాజ్యంగా కట్టడాలు చేపడుతామంటే కుదరన్నారు. ప్రజల తరఫున బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి నువ్వు శివతాండవం చేసినా, డిస్కో డాన్స్ చేసినా మూసీ ప్రాజెక్టును అడ్డుకుని తీరుతాం

# మరోసారి వెనుకంజ - ఇంటర్ ఫలితాల్లో 62.50 శాతంతో 33 స్థానంలో ఆదిలాబాద్ జిల్లా

రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18వ తేదీ వరకు జరిగిన విషయం తెలిసిందే. అక్షర క్రమంలో ముందున్న ఆదిలాబాద్ జిల్లా ఇంటర్ ఫలితాల్లో మాత్రం రాష్ట్రంలోనే వెనుకంజలో ఉంది. ఫస్ట్ ఇయర్ 50.77 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో 32 స్థానానికి, అదే ద్వితీయ సంవత్సరంలో 62.50 శాతం ఉత్తీర్ణతతో 33 స్థానానికి పడిపోయింది. ఇందులో ఒకేషనల్ కలిపి ఫస్ట్, సెకండ్ ఇయం విద్యార్థులు 17,059 మంది పరీక్షలు రాయగా 9,898 మంది విద్యార్థులు మాత్రమే మంచి మార్కులు సాధించారు. ముందుస్థానంలో బాలికలే ఉత్తీర్ణత : ఇక బాలురతో పోల్చుకుంటే బాలికలే ఎప్పటిలానే ఉత్తీర్ణతలో ముందు స్థానంలో ఉన్నారు. జనరల్ విభాగంలో ప్రథమ సంవత్సరంలో బాలురు 3773 మంది పరీక్షలు రాసి 1,200 మంది పాస్ అవ్వగా, బాలికలు 3,928 మందిలో 2,519 మంది 64 శాతం ఉత్తీర్ణులై పైచేయి సాధించారు. సెకండ్ ఇయర్ బాలురు 3,647 మందికి 1,847 మంది పాసయితే బాలికలు 3,871 మంది పరీక్షలు రాసి 2,852 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురు 50.64 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా బాలికలు మాత్రం ఏకంగా 73.68 శాతం ఉత్తీర్ణత నమోదు చేసి ఔరా అనిపించారు. ఒకేషనల్ విభాగంలో ఫస్ట్ ఇయర్ 935 మందికి 620 మంది 66.31



శాతం ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో తొమ్మిదో స్థానం సాధించారు. సెకండ్ ఇయర్ 905కు 669 మంది 73.92 శాతం ఉత్తీర్ణతతో 17వ స్థానంతో సరిపెట్టుకోవడం కొంత రిలీఫ్‌ని ఇచ్చింది. సప్లిమెంటరీ పరీక్షలకు విద్యార్థులను ప్రణాళికాయుతంగా సన్నద్ధం చేయాలి. వచ్చే విద్యా సంవత్సరంలోనైనా మెరుగైన ఫలితాలు పొందేలా సంబంధిత అధికార యంత్రాంగం విశేష కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఫెయిలైతే ఇంకో అవకాశం ఉంది, కానీ : రాష్ట్రంలో ఇంటర్ ఫలితాలు విడుదలైన తర్వాత చాలా మంది విద్యార్థులు మనస్తాపానికి చెంది ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. మార్కులు, ర్యాంకుల కన్నా జీవితం ఎంతో ముఖ్యమైనది. పరీక్షల్లో ఫెయిలైతే ఇంకోసారి రాసేందుకు అవకాశం ఉంది కానీ కుంగుబాటుకు గురైతే మాత్రం దాని వల్ల తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటే విలువైన జీవితానికి ఇంకో సప్లిమెంటరీ ఉండదు. వీటికి ఫలితం ఎలా వచ్చినా ప్రయత్నం అనే ప్రయాణాన్ని కొనసాగిస్తే మున్ముందు ఎన్నో మంచి మైలు రాళ్లు కనిపిస్తాయి. వాటిని చేరుకుంటే చక్కటి భవిష్యత్తు ఉంటుంది. మార్కులు కేవలం ఆ షీట్‌లో మాత్రమే ఉంటాయి. ఆ ఫలితాలు మీ శ్రమకు ఒక అంచనా మాత్రమే. మార్కులు తగ్గినా, ఫెయిలైనా ప్రతిభ లేనట్లు కాదు. మీ భవిష్యత్తును అది ఏ మాత్రమూ ప్రభావం చేయదు. ఆ ఫలితాలు మీ జీవితాన్ని నిర్ణయించదు. ఫలితాల కన్నా మీ ప్రయత్నమే మీకు అసలైన గుర్తింపు. జీవితం పరీక్ష కాదు. లైఫ్?లో పరీక్షలు ఒక చిన్న భాగం మాత్రమే. మీ మార్కుల చూసుకొని ఏ మాత్రం బాధపడకండి. స్నేహితులతో తల్లిదండ్రులతో మాట్లాడండి. మరో ప్రయత్నం చేయండి తప్పకుండా విజయం సాధిస్తారు.

Edited, Printed, Published and Owend by kanukula ananthareddy , Printed at anusha prienters , Hyderabad-500001.
Published at h.no : 10-74 ,Sircilla - 505103, Telangana. Editor : kanukula ananthareddy, (TS 24 0026809) e-mail : netiprabhatadarshini@gmail.com. Cell : 94932 72754